# కుజుడికోసం

డా॥ చిత్తర్వు మధు





# కుజుడికోసం

(నాలుగో సహస్రాబ్ది కథ)

డా॥ చిత్తర్వు మధు

వాహిని బుక్ ట్రస్ట్
"యర్లపాటి వారి ఇల్లు"
ఇం.నెం. 1-9-286/2/P విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గర)
హైదరాబాద్ - 500044

**KUJUDI KOSAM.......!!!** *(Space Opera)*
*(Serialized in 'Rachana' - Telugu Monthly)*
*by* ***Dr. Chittarvu Madhu***

First Edition : September, 2012

Publication No. 103

© Author

*Produced and Published by :*
**Vahini Book Trust (V.B.T.)**
*'Yadlapati's Home'*
H No. 1-9-286/2/P
*(Near Ramnagar Gundu)*
Vidyanagar
Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500

A
Service Oriented
Institution
Administrated
by
Y.V.S.R.S.
TALPA SAI

*Sole Distributors :*
**M/s. Navodaya Book House** :: Ph: 040 - 24652387
*H.No. 3-3-865, Opp. Arya Samaj Mandir,*
*Kachiguda, Hyderabad - 500 027*

*Layout & Designed by :*
**Rachana Entinti Patrika,** Hyderabad - 500 044

*Text & Title Printed at :*
**Charita Impressions**
1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

Total Pages : 227

Price : ₹ 150/-    US $ : 10

ISBN : 978-93-81931-03-5

# కుజుడి కోసం.....!!!



నాలుగో సహస్రాబ్ది కథ

డాక్టర్ చిత్తర్వు మధు

# 3264 ఎ.డి.

## జీవితకాలపు స్వప్నం!

*అరుణ గ్రహం....*

అర్ధరాత్రి ఆకాశంలో రుధిరకాంతులతో ధగధగా మెరిసిపోయే అంగారక గ్రహం భూమికి సుమారు మూడు కోట్ల మైళ్ళ దూరంలో వుండి సూర్యుడి నుంచి పన్నెండు కోట్ల మైళ్ళ దూరంలో దాని చుట్టూ తిరుగుతూ వుంటుంది.

నాకు ఆ గ్రహం అంటే ఇష్టం! ఆరాధన! ఆకర్షణ!

మా యూనివర్సిటీ, పరిశోధనశాలలో ఉన్న టెలిస్కోప్‌ల్లో నుంచి ఎక్కువగా కుజుడి కోసమే వెదికేవాడిని.

అది ఏదో వర్ణించలేని ఆకర్షణ!

నా చిన్నతనం నుంచి, విద్యార్థి దశ నుంచి – చివరికి మధ్య ఆసియాలోని ఈ 'ఇండికా సెంట్రల్' విశ్వవిద్యాలయంలో బయోమెడికల్ ఇంజనీర్‌గా పరిశోధనలలో ఉద్యోగం చేస్తున్నప్పటి వరకూ అంగారకుడంటే ఆకర్షణ! ఏదో తెలియని శక్తి అరుణ కిరణాలతో నన్ను పిలుస్తున్నట్లు, రమ్మని ఆహ్వానిస్తున్నట్లూ... బలమైన అయస్కాంతశక్తి మెదడు మీద పనిచేసి నన్ను రమ్మని బలవంతపెడ్తున్నట్లూ అనిపించేది.

ఎప్పుడు కుజునిలోని పెద్ద పెద్ద ఎర్రని క్రేటర్స్‌నీ, పర్వతాలనీ మా టెలిస్కోపులలో చూసినా, నాకు మళ్ళీ మళ్ళీ కలలు వచ్చేవి. ఏదో ఒకరోజు కుజుని నుంచి నా కోసం ఎవరో వస్తారు లేదా నేనే కుజుడి కోసం వెళ్తాను. ఇది నా అంతరాత్మలో బలమైన నమ్మకంగా ఏర్పడిపోయింది. ఒకరోజు స్పేస్‌సూట్ ధరించి, టికెట్, వీసా తీసుకుని కుజుడికి ప్రయాణం చేస్తాను అని గట్టి నమ్మకం... వాంఛ... ఆశ.... ఏర్పడి పోయింది నా మనసులో.

అక్కడవున్న మానవులూ, మానవులవలె వుండే హ్యూమనాయిడ్స్, స్థిరపడివున్న కాలనీలు చూడాలి... అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవాలి...

కాని ఈ సహస్రాబ్దిలో కూడా గ్రహాంతర ప్రయాణం, గెలాక్సీల ప్రయాణం సాధ్యమే కాని అది చాలా ఖర్చుతో కూడిన పని.

మీరు ఒకవేళ నా కథని మూడో సహస్రాబ్ది 21వ శతాబ్దంలో చదువుతున్నారేమో అనుకుంటా – ఆశ్చర్యపడకండి!

భూమి అప్పటి భూమి కాదు. విశ్వం అప్పటి విశ్వం కాదు. విజ్ఞానశాస్త్రం ఎంతో

పురోగమించింది. భూమిలో రెండుసార్లు అణుయుద్ధాలు, రెండుసార్లు ప్రకృతి వైపరీత్యాలు జరిగి చాలా భాగం నాశనం అయింది.

అయితే మధ్య ఏసియా, ఆమెరికా, యూరప్ లాంటి ప్రాంతాల్లో అద్భుత పురోగతి చెందిన విద్యాలయాలు, మానవ ఆవాసాలు వున్నాయి. అలాగే ఎన్నో ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఇంకా బీదప్రజలు నివాసం ఏర్పరచుకుని నివసిస్తూనే వున్నారు.

గ్రహాంతర యాత్రలు చేయడానికి అంతరిక్ష నౌకలు, సుదూర గెలాక్సీల ప్రయాణానికి కాలవేగంతో ప్రయాణించే 'టేకియన్' సిస్టమ్స్‌తో కూడిన అద్భుత ప్రయాణ సాధనాలు ప్రస్తుతం వున్నాయి.

భూమి నుంచి చాలా దేశాల ధనవంతులు ఇతర గ్రహాల్లోకి వలసపోయి కాలనీలు ఏర్పరచుకుని నివసిస్తున్నారు. సౌరకుటుంబంలో, ఇంకా గెలాక్సీలో అక్కడక్కడ గ్రహాల్లో వివిధ రకాల జీవనోపాధులతో, వివిధ రకాల నాగరికతల్లో – మనుషులు నివసిస్తున్నారు. వాతావారణ కాలుష్యంతో, దురాశతో భూవాసులు చేసుకున్న అణుయుద్ధాలతో భూమి నాగరికత చాలావరకు ధ్వంసమై మళ్ళీ మళ్ళీ పునర్నిర్మాణం అయింది.

ఈ సహస్రాబ్దిలో అంతర్గ్రహ ప్రయాణ సాధనాలతో బాటు, సమాచారం ఇచ్చి పుచ్చుకునే వ్యవస్థలూ, అంతులేని విజ్ఞాన సర్వస్యం దాచుకుని మనం చెప్పినట్లు చేసే అద్భుత శక్తులు గల 'రోబట్స్', మనిషిని కనీసం మూడు నాలుగు వందల సంవత్సరాలు జీవింపచేసేట్లు చేసే వైద్యప్రగతి – అంటే క్లోనింగ్, స్టెమ్ సెల్స్... రోబోటిక్ సర్జరీ, శక్తివంతమైన మందులూ, వ్యాక్సిన్‌ల వలన... – ఇవన్నీ జరిగాయి.

కాని భూమిలోని కాలనీల్లో మిగిలిన మేం కొందరం కొంచెం వెనకబడే వున్నాం ఆర్థికంగా, శాస్త్రీయంగా... సాంస్కృతికంగా భూమి ఒక వెనకబడిన గ్రహంగా మిగిలి పోయింది. కాని ఉన్నత విలువలు, స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం – ఇవి మిగిలేవున్నాయి. భూమిని పరిపాలించి నిర్దేశించే 'ఎర్త్ కౌన్సిల్' అమెరికా ఖండం నుంచి అన్ని కాలనీలనీ కూడా ఒక సుదూర, అదృశ్య ప్రభుత్వం నియంత్రిస్తుందంటారు. గ్రహాంతర యాత్రలనీ, భూమి రక్షణనీ, విజ్ఞాన వ్యవస్థనీ, ఆర్థిక వ్యవస్థనీ ఈ సుదూర ప్రాంతంలోని కౌన్సిల్ సభ్యులు పర్యవేక్షిస్తుంటారు. దాన్ని తీసివేస్తే మిగిలిన వ్యవస్థలన్నీ స్వయంపాలితాలు.

నాకు రాజకీయాలు తెలియనివే! నేను ఓ కుగ్రామం 'ఆమ్రపాలి'లో పుట్టి పెరిగి, కష్టపడి చదివి ఇప్పుడు ఈ 'ఇండికా సెంట్రల్'లో ప్రొఫెసర్‌గా ఉద్యోగం సంపాదించాను.

నాకు వయస్సు ఏభై ఏళ్ళు అయినా సహస్రాబ్ది ప్రమాణాలతో అయితే నేను యువకుడి కిందే లెక్క! ఎందుకంటే ఇప్పుడు భూమిలో అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో మూడు వందల సంవత్సరాలు బతుకుతున్నారు.

కుజుడి కోసం నా అంతరంగంలో ఒకటే ఆవేదన... ఆకర్షణ...

అందుకోసం నా జీతం అంతా బ్యాంకులలో దాచి దాచి చివరికి కుజుడిలోనికి ప్రయా

ఱం కోసం టికెట్ కొనగలిగాను.

నేను కొన్న టికెట్ సాదా 'ఎకానమీ క్లాస్'ది. స్పేస్‌మాస్క్‌లు ధరించి బంకర్స్‌లో పడుకుని, మా భూమిలోని ఆసియాలోని స్పేస్‌పోర్ట్‌లో నౌక ఎక్కితే, సంవత్సరం సుదూర ప్రయాణం తర్వాత చివరికి కుజుడి స్పేస్‌డ్రోమ్‌లో దిగాను.

ఇది కుజుడిలోని మానవ నివాసమైన కాలనీలోని ముఖ్యపట్నంలో వున్నది. దీనినే 'మార్స్ హ్యూమన్ కాలనీ' అంటారు. నేను వచ్చిన అంతరిక్ష నౌకలో ఆక్సిజన్, భూమిలాగానే వాతావరణం వుంటాయి. ఇది నీలిరంగులో పారదర్శకంగా వుంటుంది. కాని టికెట్ ఖరీదు తక్కువ కావడం వల్ల చాలా నెమ్మదిగా ప్రయాణిస్తుంది. అంటే కనీసం ఒక భూమి కాల మానపు సంవత్సరం!

కుజుడి స్పేస్‌డ్రోమ్ పెద్ద 'డోమ్' ఆకారంలో వుంది.

ఇక్కడ కూడా డోమ్ అద్దాల పైకప్పులోంచి సూర్యకాంతి, గోడల్లోంచి ఆక్సిజన్ సరఫరా వుండటంవల్ల భూమి వలెనే వుంది.

కుజుడి ఉత్తర దక్షిణ ధృవాల్లో అనంతమైన మంచుకొండలు, గడ్డకట్టిన ఐస్ వున్నాయి. గత సహస్రాబ్దిలో వీటి అడుగున జలరాశులు కనుగొన్నారు.

ఐస్‌ని కరిగించి జలాన్ని ఉత్పత్తిచేసి దాంట్లోంచి హైడ్రోజన్, ఆక్సిజన్ తయారుచేసి వాటిని గొట్టాల ద్వారా కుజుని మధ్యభాగంలో వుండే 'మానవ కాలనీ'కి సరఫరాచేసే బృహత్తర కార్యక్రమం గత వెయ్యేళ్ళ క్రితం జరిగింది. దానితో ఇక్కడ మానవ ఆవాసాలు ఏర్పడ్డాయి.

కుజుడు ఉపరితలానికి కొంచెం ఎత్తుగా ఎగిరే చిన్న 'ల్యూనా ఖోడ్' లాంటి ప్రయాణ సాధనంలో నేను ముఖ్యనగరంలోకి ప్రవేశించి ఒక హోటల్‌లో దిగాను.

నీలికళ్ళ మార్షియన్ రిసెప్షనిస్ట్ బంగారు రంగు జుట్టులోంచి వచ్చిన ఒక చిన్ని ఏంటెన్నాతో ఎర్రటి డెస్క్ వెనక కూచుని వుంది. అయస్కాంతంలాంటి చూపుల్తో, సమ్మోహనంగా వుండే చిరునవ్వుతో నన్ను స్వాగతించింది.

నా బడ్జెట్‌కి తగినట్లుగానే నాకొక చిన్న గది దొరికింది. 'యూనివర్సల్ యూనిట్స్' అనే కరెన్సీతో, డబ్బులు ఇచ్చి నా ఎడ్రస్ రాసి, రూంలోకి వెళ్ళి పాలరాయిలాంటి పదార్థంతో చేసిన మెత్తటి బెడ్‌మీద కూలబడ్డాను.

నాది మంచి 'వ్యూ' వున్న గది. అద్దాల తలుపులు. పరదాలు తోసి చూస్తే కనిపించేదంతా ఎర్రటి గోతులు, రాళ్ళు వున్న అంగారక ఉపరితలం... దూరాన ఎర్రటి కొండలు.

మరొకపక్క 'మార్స్ హ్యూమన్ కాలనీ' ముఖ్యనగరం. దాని పేరు 'లిబర్టీ'. ఈ నగరం పెద్ద గాజుడోమ్ కింద నిర్మితమై వుంది. డోమ్ ఎందుకంటే కుజుడి ఉపరితలంలో ఆక్సిజన్ లేదు. 'గ్రావిటీ' (ఆకర్షణ) తక్కువ. ఈ డోమ్‌లలోకి ఆక్సిజన్ నిరంతరం వస్తూంటుంది.

మనుష్యులు తేలిపోయిన్నట్లు నేలపైగా నడుస్తారు. రోబట్లు, పూర్వం మీకు 21వ

శతాబ్దంలో తెలిసిన చిన్న చిన్న ఎయిర్ టాక్సీలు, ల్యూనాకోడ్ లాంటి వాహన సాధనాలు వాడతారు.

డోమ్ బయటకి వెళ్తే ఆక్సిజన్ దొరకదు. పగలు $100^0$ సెంటిగ్రేట్ వేడి. రాత్రి $-90^0$ సెంటిగ్రేడ్ చలి. గోతులు, రాళ్ళు, దుమ్ము. అప్పుడప్పుడు తుఫానులు. స్పేస్‌సూటు, ఆక్సిజన్ సిలిండర్ లేకపోతే ఓ గంటలో మరణం తథ్యం. అందుకనే 'డోమ్ సిటీ' బయటకి వెళ్ళాలంటే వాహనం, స్పేస్‌సూట్, ఆక్సిజన్ తప్పనిసరి.

ఇది మరో నాగరికత, మరో జీవన విధానం....!

ఫ్రిజ్‌లోని పానీయం తాగి గాజు కిటికీలోంచి ఎర్రని నేలని చూస్తూ అనుకున్నాను....

'ఇంతదూరం ఎందుకు వచ్చాను. ఏమిటి ఈ గ్రహంలోని ఆకర్షణ? ఈ బలమైన అనుబంధం?'

ఈ సందేహం మీకూ వచ్చి వుంటుంది. ఇప్పుడు చెబుతాను వినండి.

నేనిక్కడకి వచ్చింది ఒక కలని నిజం చేసుకోవాలని.

ఎన్నో సంవత్సరాల నుంచి నా స్వప్నాలలో ప్రత్యక్షమై నన్ను ఆకర్షించి, శాసించి, ప్రేమించి మాయమైపోతుండే, కుజగ్రహపు అందాలరాశి. బంగారు రంగు కేశాలు, నీలి కళ్ళు ఎదుటి వారిని మంత్రముగ్ధులని చేసే చూపూ....

*'సయోనీ....!'*

మీకు నవ్వు రావచ్చు... ఆమెని నా కలల్లో చూసిచూసి చిన్నతనం నుంచి ప్రేమించాను.

ప్రేమ... ఈ నాలుగో సహస్రాబ్దిలో కూడా మనిషి హృదయాన్ని శాసించే మధుర భావన ఈ యాంత్రిక నాగరికతలో కూడా మిగిలే వుంది.

అది మానవుల అదృష్టమేమో? లేక బలహీనతో....

సయోనీ నా కలల్లోకి రాని రోజు లేదు.

'నువ్వు అంగారక గ్రహం ఎప్పుడు వొస్తావ్?.... నీ కోసం పరితపిస్తున్నా!... నువ్వు త్వరగా రా!' – ఇవే మాటలు పదేపదే ఆమె నుంచి వినబడేవి.

ఈ గ్రహం రావాలని, తనని కలవాలని ఆహ్వానించేది, నన్ను రెచ్చగొట్టేది – ఆమె మాటలూ చిరునవ్వే!

ఆమె తలపై కొందరు కుజ వాసులకున్నట్లుగా 'ఏంటెనా' వుందా? – లేదు!

ఆమె మన భూగ్రహపు స్త్రీ వలెనే ఆకర్షణీయంగా వుండేది. ఆమె కుజుడిలో స్థిరపడిన భూవాసుల కుటుంబంలోనిది అనుకున్నాను.

ఆమె నవ్వు సుమనోహరంగా వుండేది. ఆమె శరీరం బంగారు రంగు పల్చని వస్త్రంలో మెరిసిపోతూ ఆకర్షణీయంగా వుండేది.

ఒక్కోసారి ఆమెని చూస్తే ఆమెకి మంత్రవిద్య తెలుసా లేక కుజునిలోని ప్రజల కుండే – నాకు తెలీని – అద్భుత శక్తులున్నాయా అని అనిపించేది.

ఎందుకంటే ఎప్పుడామె నా కలలలో కనబడినా, ఆమె తన శరీరం చుట్టూ ఒక అతీంద్రియమైన నీలి వెలుగుతో ఆకాశంలో ఎగురుతున్నట్లు కనిపించేది.

ఒక్కోసారి నా స్వప్నంలో ఆమె కోపంగా వున్నట్లు, కళ్ళలోంచి ఎర్రని లేజర్ కాంతితో నిప్పులు కురిపిస్తున్నట్లు కనబడేది.

ఒకేసారి ఆమె అందంగానూ, భీతిగొల్పేట్లుగానూ వుండేది.

ఒకేసారి ప్రేమించదగిన వ్యక్తిగానూ, భయానకంగానూ కనిపించేది!

నన్ను సమ్మోహితుడిని చేసే మహారూపవతి.....

ఆమెని  కోరుకున్నాను. అది ఒక బలీయమైన పురాతనమైన ఆకర్షణ!

మీకు అనుభవిస్తేనేకాని అర్థం కాదు.

అదుగో... ఆ సయోనీని ఏమైనా సరే కుజగ్రహంలో వెదికి, చూసి కలుసుకోవాలనే వుద్ధేశ్యంతోనే ఇక్కడికి ఇంత కష్టపడి వచ్చాను.

నా గదిలో కుజ గ్రహపు రొట్టెల బిస్కట్లు, భూమి నుంచి తెచ్చిన కాయగూరలతో అల్పాహారం ముగించి విశ్రాంతి తీసుకున్నాను.

ఈరోజు అంతర్‌గ్రహ ప్రయాణంవల్ల వచ్చిన బడలిక, శారీరక మార్పులు అలవాటు అయ్యేవరకు విశ్రాంతి.

రేపు నా అన్వేషణ మొదలవుతుంది.

## - 2 -

## గైడ్‌ల్యూనా

**భూ**మికి మూడున్నర కోట్ల మైళ్ళ నుంచి ఐదు కోట్ల మైళ్ళ దూరంలో కుజగ్రహం... ఈ కుజగ్రహం సెకండుకు $15^{1/2}$ మైళ్ళ వేగంతో సూర్యుడి చుట్టూ తిరుగుతుంది. అంటే కుజుడికి సూర్యుడి చుట్టూ తిరగడానికి 687 రోజులు పడుతుంది. ఇదే కుజ సంవత్సరం.

కుజుడు తన చుట్టు తను తిరగడానికి 24 గంటల 37 నిముషాల 32 సెకండ్లు పడుతుంది. అంటే భూమిలో వలెనే ఒక రోజు వుంటుంది. అయితే కుజుడి ద్రవ్యరాశి భూమిలో నూటికి 11 వంతులు, సాంద్రత భూమి కంటే తక్కువ. భూమి ఉపరితల వైశాల్యంలో నూటికి 20 వంతులే కుజ వైశాల్యం. ఆకాశంలో భూమి ఆక్రమించే స్థలంలో నూటికి 15.3 వంతులే కుజుడు ఆక్రమిస్తాడు.

అంటే కుజుడు భూమి కంటే చిన్న. కుజుడి ఆకర్షణశక్తి భూమి ఆకర్షణశక్తిలో 37% మాత్రమే! అంటే భూమి మీద 100 కిలోలు వుండే మనిషి ఇక్కడ 37 కిలోలే వుంటాడు.

కుజుడి నుంచి వస్తువుల పలాయన వేగం తక్కువ. అందుకనే తేలిక వాయువులన్నీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1202**

* * *

**Read other books of Dr. Chittarvu Madhu @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Chittarvu+Madhu&id=169**